


# స్వప్నాల రిహార్సల్

డాక్టర్ కె.వి. కృష్ణకుమారి

ఖరీదైన హోటల్ కళకళ లాడుతోంది.

కనీవినీ ఎరుగని జనసందోహం కదలిక లేకుండా కదిలితే తమ తమ స్థానాలు ఎక్కడ చెదురుతాయో నన్నంత భయంగా ఊపిరి బిగబట్టి చూస్తున్నారు.

మంచు కురుస్తున్నా చలిగాలి కదిలిస్తున్నా మనసులోవున్న అభిమానం మరింత పెరుగుతోంది. కాలం గడుస్తున్నా బరువైన నిట్టూర్పులే తప్ప విసుగు ఎవరి మొహంలోనూ చూద్దామన్నా కన్పించటంలేదు.

అన్ని తరగతులకూ చెందిన అభిమానులు అరమరిక లేకుండా తమ అభిమాన కథానాయకుడికోసం ఎదురుతెన్నులు చూస్తున్నారు.

ఆ రోజు.

ఎన్నో సంవత్సరాల తరువాత ఆంధ్రుల అభిమాన హీరో తన స్వస్థలానికి అవుట్‌డోర్ పనిమీద రావటం జరిగింది.

క్షణం కూడా తీరిక దొరకని అతనిని నివాసస్థలంలో కలిసే వీలు లేక, అవకాశం దొరకకా, ప్రవేశం అందకా—అవసరంరాకా తాహతు లేకా, అభిమానాన్ని గుప్తంగా గుండెల్లోనే దాచుకున్న అభిమాన ధనులు అభిమానాన్ని విడిచి అభిమానంతో పడిగాపులు పడుతున్నారు ఆరాటపడుతున్నారు.

అదే హోటల్లో—

ఫామిలీ రూములో ఒకమూలగా కూర్చుని వుంది రాధ.

నిరీక్షణలో కొన్ని గంటలు గడిచిపోతున్నాయి—

ఆరాటంలో క్షణాలు దొర్లిపోతున్నాయి—

ఐనా కాలం స్తంభించినట్టుంది. ఆశ ఆస్తంభనను ఆనందగా భరిస్తోంది.

ఊరికే కుర్చుంటే బావుండదు...—

అందుకే చిప్స్‌ముని పంటితో కొరుకుతూ గుమ్మం వంకే చూస్తోంది. అందరూ తమ అభిమాన హీరోకోసం కళ్ళల్లో వొత్తులు పెట్టుకుని చూస్తున్నారు—

అందరి కళ్ళల్లోనూ హీరో వర్షిప్ కొట్టొచ్చినట్టు కన్పిస్తోంది. అభిమాన సంఘాలు నిలువెత్తు పూలమాలలతో గుంపుగా గోలగా కేరింతలు కొడుతున్నారు—

'సార్ ... ఇంటిమేషనేదైనా వచ్చిందా? ప్రతాప్‌శంకర్ ఇవాళ ఇక్కడుంటం ఖాయమేనా?''

''ష్యూర్‌గా నైటుంటారా? ఐతే కొద్ది కాలం స్పెండ్ చెయ్యొచ్చు ...''

''కొంపదీసి అవుట్‌డోర్‌లోనే వుండి పోరు కదా?''

''అక్కడ వాళ్ళకేదైనా స్పెషల్‌గా ఎకామడేషన్ వుందాసార్,''

''.....పోనీ దగ్గర్లో ఫోనేదైనా వుంటే-''

రిసెప్షన్ అతను అన్నిటినీ మొహం చిట్లించి వింటూకూర్చున్నాడు— కొన్ని గంటలుగా ఈ ప్రశ్నలు చెవుల్లో హోరెత్తిస్తున్నాయి—వేడివేడి కాఫీ తెప్పించుకుని తలనెప్పి తగ్గించుకొటానికి వ్యర్థ ప్రయత్నం చేస్తున్నాడు—

బుద్ధుడ్లా కూర్చున్న రిసప్షనిస్ట్‌తో విసిగిపోయిన జనం స్వంత వ్యాఖ్యానాలు మొదలు పెట్టారు.

అందర్నీ తదేకంగా చూస్తున్న రాధకళ్ళలో ఆనాటి ప్రతాప్ శంకర్ లీలగా కదిలాడు.


రెండేళ్ళ పసిపాప రాధని భుజాన వేసుకుని మాస్టారింట్లో ఎక్కాలు వల్లెవేసే శంకర్ పదేళ్ళ పసివాడిగా రాధకసలు గుర్తు లేక పోయినా—

"నేను నిన్ను జోకొడుతుంటే నీ చిట్టి చేతులో్త నువ్వు నన్ను జోకొట్టే దానివి తెలుసా?–అప్పుడెంత ముద్దొచ్చేదానివో నీకేం తెల్సు?"

ఊహ తెల్సిన తనని ముద్దుగా వొళ్ళో కూర్చోపెట్టుకుని చెప్పే అందమైన శంకర్ వంక చక్రాల్లాంటి కళ్ళతో విచిత్రంగా చూసేది రాధ.

అర్ధరాత్రుళ్ళు శంకర్ పరీక్షలకని చదువుతుంటే–నిద్రరాని చిన్నిరాధ–శంకర్ వొళ్ళోనే ఆదమరచి నిద్రపోయేది.

"మాష్టారూ మీకింతమంది పిల్లలున్నారుగా– పోనీ రాధని మా కిచ్చెయ్యండి–ప్రాణంకన్నా ఎక్కువగా చూసుకుంటాము..." పెద్ద చదువులకెళ్ళినా

మమకారం తండ్రిమీద అభిమానం చంపుకో లేని శంకర్ విరిసీ విరియని మొగ్గలా ముడుచుకుపోయిన తనని అనురాగంతో చూసేవాడు.

"నీ అభిమానం నాకు తెలియనిదా నాయనా- రాధని మీకిచ్చెయ్యనంత మాత్రాన అది నీకేమీ కాకుండా పోతుందా? మీ ఇద్దరి గుండెల్లో ఆ దేముడే అనురాగబీజాలు వేశాడు. వాటిని మీరు పసితనంనుంచీ అభిమానంతో పెంచుకున్నారు...నువ్వెంత శ్రీమంతుడివైనా ముందు ముందెంత గొప్పవాడివైనా నీ మనసు గొప్పదే బాబూ-అందులో ఈ బీద మాష్టారుకీ, మా రాధతల్లికీ - శాశ్వత స్థానం వుంటుంది..."

మాష్టారి కంటిపొరల్లో మెరిసే వాత్సల్యాన్ని తన్మయతలో చూసేవాడు శంకర్.

"మాష్టారూ- మేం మద్రాస్ వెళ్ళిపోతున్నాం. అక్షరాభ్యాసం చేయించి ఇంతవాణ్ణి చేశారు. నా ఆశయాలకు తగినట్టు...నేను ఎదగాలనీ, ఆత్మవిశ్వాసంతో ముందంజ వేయాలనీ నన్ను ఆశీర్వదించండి-"

వినయంగా వొదిగినిల్చున్న - శంకర్ ని చూస్తుంటే మాష్టారికళ్ళు ముత్యాల్ని వర్షించాయి-

మూగగా దీవించాయి-

"మాష్టారూ ఒక్కమాట రాధతెలివైంది అందరి లాంటిది కాదు అందరిలా మీరు పెంచలేదు కూడా అందుకేఇక ముందుకూడా ఆ ప్రత్యేకతను ఏమాత్రం తగ్గించకండి. ... రాధ వ్యక్తిత్వాన్ని పెంచండి -

## పాప్యులారిటీ ఈజ్ సిన్

-రాధా-"

వెళ్ళబోతున్న శంకర్ని చూసి పసివాడిలా వెక్కిళ్ళు పెట్టింది రాధ

"వస్తానమ్మా-"

వాత్సల్యంగా చూసిన ఆనాటి చూపే ఇప్పటికీ గుండెల్లో స్థిరంగా నిల్చిపోయింది-

రాధలో మిగిలిన అభిమానం మాయలేదు-

అంతరంగంలోవున్న ఆప్యాయం చెదరలేదు

కానీ కాలం మారింది. పరిస్థితులు మార్చాయి-

గంపెడు సంసారానికీ, పక్షవాతంతో తీసుకుంటున్న తండ్రికీ, విడరాని బంధాలకీ, విడదీయలేని బాధ్యతలకీ శంకర్ ఆనాడు ఇచ్చిన సలహా ఆధారమైంది.

తనకాళ్ళ మీద నిలబడి వ్యక్తిత్వం అందుకున్న రాధ ఈరోజు తనకుటుంబానికి అండగా నిలవగలిగింది.....

"అమ్మా....అవతల కష్టమర్స్ నిలబడి వున్నారు...."

ఉలిక్కిపడింది రాధ-

ఏమీ ఆర్డరివ్వకుండా ఉరికే కూర్చోటం జేరాలు పోగొట్టటం అపరాధమన్నట్టు చూస్తున్నాడు సర్వర్.

ఎదురుగా నలుగురైదుగురు తనవంక వెకిలిగా చూట్టం గమనించి. సిగ్గుతో తల వంచుకుంది.

"ఏమైనా ఆర్డరిస్తారా అమ్మా-"

సర్వర్ అడగటం పూర్తికాకుండానే కిసుక్కున నవ్వాడొకడు

"అర్ధంలేనిమాట...కూర్చున్నదెందుకో.. ఎవరికోసమో అర్ధం కావట్లా..హీరోగారి.!"

అంతలో బయట కలకలం రేగటం - పోలీసు విజిల్స్ హడావుడి చుట్టుముట్టడం- ప్రశాంత వాతావరణం అల్లకల్లోల మవటం గమనించిన సర్వర్తో సహా, ఆ నలుగురూ హడావుడిగా బైటికి నెడుతుంటే-

అదిరే గుండెలతో లేచి నిలబడింది రాధ-

"హీరో ప్రతాప్ వర్ధిల్లాలి. హీరో ప్రతాప్ వర్ధిల్లాలి. హీరో..." క్షణంలో అభిమానుల ఆనందం ఆవేశం అంతరిక్షానికి దూసుకు పోయాయి.

కదిలే సందులేక ఇంపాలా నిస్సహాయంగా ఆగిపోయింది. అలసిన మొహంలో అందం కొట్టొచ్చినట్టు కన్పిస్తూంటే- అన్నిరి కళ్ళల్లో చిలిపిదనం అప్యాయంగా పలకరిస్తుంటే మహా పండితుడి నేర్పుతో మేక ప్పైనా చెదరకుండా హుందాగా కాలో్ంచి దిగుతున్న తమ అభిమాన హీరోమీద పూల దండల వర్షం పడింది. కెమేరాల మెరుపులు మెరిశాయి. అభిమానుల నీడలు మబ్బుల్లా కమ్ముకున్నాయి.

క్షణంలో అతన్ని బుజాని కెక్కించేసుకున్న ఆపలేని అభిమానం ఆనందంతో వెర్రి కేకలు పెట్టింది.

ఇటువంటి సన్నివేశాలు సర్వ సామాన్యమైనట్టు, తియ్యగా నవ్వుతూ ఆ ప్రవాహంలో తను నిలబడటానికి మాత్రం తగిన చోటుని సంపాదించుకో గలిగాడు. ఆంధ్రుల అభిమాన అందాల హీరో ప్రతాప్ శంకర్.

"కమాన్ మిస్ నీలా."

కోయ దుస్తుల్లో వున్న నటీమణి శంకర్ పిలుపందుకుంటూనే చిరు నవ్వుతో కారు దిగింది.

మరోసారి కెమేరాలు క్లిక్ మన్నాయి!


మరోసారి అలజడి ఉవ్వెత్తుగా లేచి అణిగి పోయింది.

"మీ అభిమానానికి కృతజ్ఞతలు. పాపం ఇంత చలిలోనూ రాత్రివేళా... ఇలా నా కోసం...!"

ఆనందంతో మాటలు రానట్టు నిలబడి పోయాడు శంకర్.

"సార్. అలా చిక్కిపోయారేమిటి?"

"ఈ పిక్చర్ రిలీజెప్పుడూ?"



"నెక్స్ట్ పిక్చర్ ఏమిటి?"

"ఈ వూళ్లో రేపుంటారా?"

"ఇవాళ మీ అభిమాన సంఘాలం డిన్నర్ అరేంజ్ చే..." ఊపిరాడని అభిమానానికి–. సమాధానంగా ఒక్క నమస్కారం పెట్టాడు శంకర్.

"చిక్కిపోవటమేం..., మీ అభిమానం అలా అన్పిస్తోంది... వాతావరణం అనుకూలంగా వుంటే బహుశా వచ్చే నెల్లో రిలీజ్ కావచ్చు..., డిన్నరా...క్షమించాలి ఇవాళ జర్నలిస్టుల గోష్ఠి, ప్లస్ డిన్నరూ వుంది. ఈ తెల్లవారకట్ల వెళ్ళిపోతున్నాను...మరోసారి కలుస్తాను...

నమస్కారం"

"హీరో ప్రతాప్ వర్థిల్లాలి ... హీరో ప్రతాప్...హీరో..." అభిమానుల ఆనందాన్ని అభిమానంతో అందుకుంటూ అలసటని కన్పించనియ్యకుండా చక చకా మెట్లెక్కి వెళ్ళిపోతున్న హీరోని వయ్యారంగా అనుసరించింది హీరోయిన్ నీల.

దిగాలుగా నిలబడిపోయిన రాధ, చుట్టూ కమ్ముకున్న నిశ్శబ్దాన్ని నిరాశగా చూసింది.

తన పిచ్చితనానికి నవ్వుకుంది.

తను చూట్టానికివచ్చిన తన శంకర్ వేరు.

ఈనాటి ప్రముఖ హీరో ప్రతాప శంకర్ వేరు. ఆనాడు తనని భుజాన్న వేసుకు తిప్పిన చిన్నారి శంకర్ వేరు.

ఈనాడు హిమాలయంలా ఎదిగిపోయిన ఈ అత్యున్నత వ్యక్తిత్వం వేరు.

ఆనాడు వినయంగా తన తండ్రిదగ్గర చేతులు కట్టుకు నిలబడ్డ ఆనాటి శంకర్ కి.

అతని చిరునవ్వుకోసం తలలు వంచి చేతులు కట్టుకుని నిలబడ్డ అశేష ప్రజావాహినిని చీల్చుకుని నడుస్తున్న ఈనాటి మేరువు లాంటి ప్రతాప్ శంకర్ కీ పోలికా ?

కనీసం తనని గుర్తుపట్టి పలకరిస్తాడనే ఆశ ఇంకా తనలో మిగిలివుందా ?

నిస్సహాయంగా ముందుకు అడుగువేసిన రాధ ఏదో బలవత్తర బంధం ఆపినట్టు ఆగిపోయింది.

"పోనీ అతను గుర్తు పట్టలేకపోయినా పలకరించకపోయినా తనొక్కసారి చూడచ్చుగా...–!"

ఏదీనిర్ణయించుకోలేక తడబడుతూ... అందరితో లిఫ్ట్ వైపుకు నడిచింది రాధ.

ఎందరో అభిమానులు ... ఎన్నోరకాల వ్యక్తులు... ఎన్నెన్నో విధాలుగా అభిమానాన్ని వ్యక్తం చేసుకోటానికి థర్డ్ ఫ్లోర్ లో వి పి రూమ్ ముందు పడిగాపులు పడివున్నారు

ఆతృతతో వచ్చిన జనం చిరునవ్వుతో బైటకు వెడుతున్నారు తృప్తితీరని అభిమానులు హీరోతో మాట్లాడిన మాటలను ఎదుటివారితో నెమరువేస్తూ ఆనందపడిపోతున్నారు.

ఇంత కోలాహలంలో కూడా ఎక్కడివాళ్ళ దృష్టి అదేపనిగా రాధమీద పడకుండా పోవటం లేదు.

సిగ్గుతో తల వాల్చిన రాధ కూల్ డ్రింక్స్ తీసుకు వెడుతున్న సర్వీస్ బాయ్ ని చిన్నగా పిల్చింది...

"...ఇదిగో. హీరోశంకర్... అదే ప్రతాప్ శంకర్ గారితో మాట్లాడాలి...!"

## బ్రిటిష్ రాకుమారిపై అభియోగం

బ్రిటిష్ రాకుమారి ఆన్నే ఒక మార్గంలో మోటారుకారు నడుపుతూ, నిర్ణీత వేగాన్ని అధిగమించారన్న ఆరోపణపై జనవరి నెలలో ఆమెపై విచారణ జరగనున్నది.

ఎలిజబెత్ రాణి కుమార్తె అయిన రాకుమారి ఆన్నే ఒక సభకు తన భర్త కెప్టెన్ ఫిలిప్స్ తో కారులో వెడుతూండగా ఒక గస్తీ పోలీస్ ఆమెను ఆపాడు. గంటకు 140 కిలోమీటర్ల వేగంతో కారు నడుపుతున్నట్టు ఆమెపై అభియోగించబడింది.

అతను విచిత్రంగా రాధని చూశాడు.

అదంత తేలిక కాదన్నట్టు తలతిప్పుతూ పోతున్న అతన్ని నిస్సహాయంగా చూసింది రాధ.

టైమ్ తొమ్మిది దాటు తోంది చాలా ఆలశ్యం అయిపోతుంది.

శంకర్ ని చూసొస్తానని, తమని మర్చిపోలేడనే నమ్మకం వుందికనుక వీలైతే తీసుకు వస్తానని తండ్రితో చెప్పి వచ్చింది

అక్కమీద నమ్మకంతో తమ అభిమాన హీరో కోసం ఇంటిల్లపాదీ ఆతృతగా ఎదురు చూస్తూ వుంటారు...

అక్కడ వాతావరణం క్షణాలమీద మారుతున్నట్టన్పించింది...

అభిమానుల స్థానాన్ని పెద్ద మనుష్యులు భర్తీ చేస్తున్నారు–

ఖరీదైన అత్తరు వాసనలు గుప్పుమంటున్నాయి–

సెంటెడ్ సిగరెట్ల పొగ వలయాకారంలో తిరుగుతోంది–

కూల్ డ్రింక్స్ బాటిల్స్ షేప్స్ మారుతున్నట్టన్పిస్తున్నాయి. ప్రక్క రూమ్ లో బసచేసిన చిల్లర ఆర్టిస్ట్స్ తాపీగా బైటకు వచ్చి బాతాఖానీ మొదలు పెట్టారు.

హీరో ప్రతాప్ గారికి జర్నలిస్ట్ల డిన్నరుంది. అం... ఓ పది నిముషాల్లో బయలుదేర బోతున్నారు. లోపలంతా ప్రొడ్యూసర్సు డిస్ట్రిబ్యూటర్స్. ఇక విజిటర్స్ ని చూసే టైమ్ లేదు. ప్లీజ్ డోంట్ అలౌ ఎనీబడీ"

రిసెప్షనిస్టుతో మాట్లాడి హడావుడిగా వెళ్ళబోతున్న పి. ఎ. రాధని చూసి ఆగిపోయాడు.

ఆ నిరీక్షణలో అర్థంకాని కొత్తదనం అర్థం చేసుకోలేని నిర్మలత్వం కన్పించినట్టు అదోలా చూశాడు.

"ఏమ్మా చాలాసేపయినట్టుంది వచ్చి"

రాధ ధైర్యంతో గొంతు సవరించుకుంది.

హీరోగార్ని చూసి... ఒక్క మాట..."

"సారీ అమ్మా, డిన్నర్ కి వెళ్ళబోతున్నారు ఎవర్నీ విజిటర్సుని అలౌ చెయ్యద్దన్నారు. అందులో లోపల చాలా ఇంపార్టెంట్ విషయాలు మాట్లాడు తున్నారు."

"చూడండి!..."

వెళ్ళబోతున్న వాడల్లా ఆగి చూశాడు.

"మా కు... అదే... మేము... ఒకేచోట వుండే వాళ్లం... ఒక్కసారి..." ఏమనుకున్నాడో. పి. ఏ. చరచరా ప్రతాప్ రూమ్ దగ్గరకు వెళ్ళి క్షణం ఆగాడు.

"తెల్సొటున్నారు. ఒక్క నిముషం మాటాడండి పోనీ..."

"సారీసార్. ఎవరో అభిమాని. మీకు తెల్సుట..."


తలుపు పట్టుకుని నిలబడ్డ పి. ఏ. ని కృతజ్ఞతతో చూస్తూ–

మెల్లగా లోపల కడుగు పెట్టింది రాధ..

తడబడుతూ చూసిన కళ్ళు... శంకర్ కళ్ళతో పెనవేసుకుని నిశ్చలంగా ఆగిపోయాయి క్షణం...–

తనిన్నాళ్ళూ మేకప్ లో చూసిన ఆంధ్రుల అందాల కథానాయకుడు కాడతను–

(36వ పేజీ చూడండి)







## పాప్యులారిటీ ఈజేసిన్

(17వ పేజీ తరువాయి)

ఒక్క కంటి చూపుతో అశేష ప్రజానీకాన్ని నిలబెట్టే శక్తిగల మేగ్నెటిక్ హీరో కన్పించలేదు.

చిన్నారి రాధని గుండెలమీద జోకొడుతూ. ఆప్యాయంగా గుండెలకి హత్తుకుని, ఆపేక్షగా చూసే ఆనాటి శంకర్ కళ్ళే–,

తన మనసులో మమతతో పెనవేసుకుపోయిన తన శంకర్ రూపమే– ఎదుటనిల్చి గుండె నిండిపోయినట్లైంది.

శంకర్ కళ్ళల్లో అర్థంకాని భావాలు మెరుపులా మెరిశాయి.

అనూహ్యమైన అనుభూతులు గుండెల్లో పెల్లుబికాయి.

"రాధా–!"

మనసు పలికినమాట.

మమతలు చీల్చుకుని పెదాలుదాటి రాలేకపోయింది.

అప్పటికే గదినిండిన ఖరీదైన జనం వింతగా చూస్తున్నారు. మేతకోసం వచ్చిన గ్రంధపాంగులు ఆకలిగా చూస్తున్నారు –డదంటే ఒకే అర్థం తెల్సిన పెద్దమనుష్యులు నోరు చప్పరించారు.

సమయాన్నీ వయసునీ అంచనా వేసుకుంటున్న అల్పబుద్ధులు ఊహాగానాలు మొదలుపెట్టారు.

ఒక అడుగు ముందుకు వెయ్యబోయిన శంకర్ కళ్ళు చురుకుగా చుట్టూ చూశాయి.

పదుచుదనపు శంకర్ని

పరువంలో వున్న రాధనీ.

అదేపనిగా చూస్తున్న రకరకాల మనుషుల్ని ఇబ్బందిగా చూసి సర్దుకున్నాడు శంకర్.

తనకెంతో తెల్సిన్న రాధని కనీసం మాట్లాడించలేక పోవటాన్ని వింతగా చూస్తూ–వైప్ చూసుకున్నాడు పి.ఎ.


"సార్ డిన్నర్‌కి పోవాలి ... ముందర జర్నలిస్ట్లతో చర్చకూడా వుంది."

దీర్ఘాలోచన్లో వున్న శంకర్ ఉలిక్కిపడ్డాడు.

అవమానంతో తల దించుకున్న రాధ, గుండెల్లో, కలుక్కున గుచ్చుకుంది. "వెడదాం పదండి" వెళ్ళబోతూ రాధని సూటిగా చూశాడు శంకర్.

"నమస్కారమమ్మా...!"

అయోమయంగా తడబడుతూ రెండు చేతులూ జోడించింది రాధ.




## గుణత్రయం-సంసారులు భక్తులు

సంసారులు రజస్తమోగుణాలకు నిలయమనీ భక్తులు సత్త్వగుణప్రధానులనీ చాలా మంది అభిప్రాయపడుతూ ఉంటారు. అది సరి కాదు. సంసారులలోనూ భక్తులలోనూ కూడా సాత్త్వికులు, రాజసులు, తామసులూ మూడుతెగలవారూ ఉంటారు. ఈ విషయాన్ని శ్రీరామకృష్ణులే ఒక ప్రసంగంలో స్పష్టంగా తెలియచేశారు.

సంసారి అయిన సాత్త్వికుడికి కట్టుకుందికి గుడ్డ కడుపు నిండడానికి ఏదో తిండి ఉంటే చాలును. ఇల్లు మంచి స్థితిలో ఉన్నా పట్టించుకోడు. శాంతం కలిగి, అమాయకుడై దయాళుడై ఉంటాడు. ఆచారనియమాలను పాటిస్తాడు. ఒకరికి ఎప్పుడూ అపకారం చెయ్యడు.

రాజసుడైన సంసారికి బడాయి కావాలి. విలువైన దుస్తులు, చేతికి గడియారం, వేళ్ళకు ఉంగరాలూ కావాలి. కళ్ళకీ కాళ్ళకీ, జోళ్ళు కావాలి. అతడు ఇంటిని బాగా అలంకరించి, గోడలకు అందమైన చిత్రాలు, ఫొటోలు తగిలించును.

తమోగుణ ప్రధానుడైన సంసారికి అహంకారం ఎక్కువ. కామ, క్రోధాదులకు అతడు వశమై ఉంటాడు. సోమరితనం ఎక్కువ. నిద్ర ఎక్కువగా ఉంటుంది.

భక్తులలో ఈ గుణాలున్నవారి పద్ధతి వేరు. సాత్త్విక స్వభావంగల భక్తుడు మిక్కిలి గోప్యంగా భగవంతుని ధ్యానిస్తూ ఉంటాడు. అతడు ధ్యానంలో వుండి కళ్ళు మూసుకుంటే ఇతరులకు నిద్రపోతున్నాడనే భావమే కలుగుతుంది. ఆహారంలో రుచీ, పచీ చూడడు. ఆకలి సమయానికి ఏది దొరికితే దానితోనే తృప్తిపడతాడు. ఇతరుల దయకు అపేక్షించి, తన్మాత్రంగా ధనాన్ని సంపాదించడు. లేదనే చింత ఉండనే ఉండదు.

రజోగుణం గల భక్తుడు తాను భక్తుడని అందరూ అనుకోవాలని అభిలషిస్తాడు. పెద్ద పెద్ద పట్టెనామాలు గాని, విభూతిరేఖలు గాని ధరిస్తాడు, మెడలో వేసుకనే తావళాలలో మధ్య మధ్య బంగారు పూసలను చేరుస్తాడు. దేవుణ్ణి పూజించేటప్పుడు విలువైన పట్టు వస్త్రాలు ధరిస్తాడు. ఇలాటి ఆర్భాటాలు చూపుతాడు.

'తమోగుణం వున్న భక్తుడు భగవంతుణ్ణి బలాత్కరించి తన కోరికలు నెరవేర్చుకోవాలని యత్నిస్తాడు. అతనికి భగవంతుడిమీద విశ్వాసం గట్టిగా ఉంటుంది. తన మొర వినకపోతే భగవంతుణ్ణి నిందించడమే కాదు. తిట్టినా తిడతాడు. అలా తొందరపడి తాను కృతార్థుడైన తర్వాత తన అపరాధాన్ని క్షమించమంటాడు, ఇతనికి తొందరపాటు ఎక్కువగా ఉంటుంది.

రజస్తమోగుణాలను ఒక్కసారిగా కాకపోయినా క్రమంగానయినా తగ్గించుకోవాలి. భగవంతునిపై విశ్వాసాలున్నా, తాను భక్తుడనని ప్రకటించుకోడానికి ఎంతమాత్రం ప్రయత్నించకూడదు. తాను తరించడానికి భగవంతుని మెప్పు కావలెనేగాని, ఇతరుల మెప్పు అక్కరలేదు. అట్లే తాను భక్తుడననే అహంకారంతో తన కష్టాలు తీర్చలేదని భగవంతుణ్ణి నిందించడం కూడా తగదు. భక్తుని హృదయాన్ని పరీక్షించడానికే యిలా చిక్కులు పెడుతున్నాడని గ్రహించాలి.

భక్తుడైనా సరే రజస్తమోగుణాలను జయించినప్పుడే అతని భక్తి మేలైనది కాగలదు.

---

ఆ కన్నీటిలో నిరసన-అవమానం- అభిమానం-పోటీలుగా కన్పిస్తుంటే-చటుక్కున తల దించుకున్నాడు శంకర్.

"...మీ అభిమానానికి కృతజ్ఞతలు, వంటరిగా చాలా దూరం వెళ్ళలేమో... ఆడపిల్లవు...రామ్మా...!"

అక్కడేవున్న డ్రైవర్ పరుగుమీద వచ్చి నిలబడ్డాడు.

"...చూడు...పాపం...ఈవిడ... ఎంతో అభిమానంతో వచ్చింది...కారు వుంది కదూ దింపిరా...!"

"స్సీ...!"

రాధని వెళ్ళమన్నట్టు చూసి- ఇక ఫంక్షన్‌కి వెళ్ళటానికి- లోనికి వెళ్ళిపోయాడు హీరో శంకర్.

* * *

నిర్జీవంగా ప్రాణం లేని బొమ్మలా కూర్చున్న రాధ- కారు హార్న్ వింటూనే ఉలిక్కిపడింది.

హడావుడిగా లేచి చుట్టూ చూసింది.

పిల్లలందరూ అమాయకంగా నిద్ర పోతున్నారు. తండ్రి నిద్రరాని కళ్ళు ఆతృతగా గుమ్మం వంకే చూస్తున్నాయి.


శంకర్ డ్రైవర్- పెద్ద పేకెట్‌తో- గుమ్మంలో నిలబడి వున్నాడు. అయోమయంగా నిలబడ్డ రాధ చేతిలో పేకెట్ పెట్టి నమస్కారం పెట్టాడు.

'అయ్యగారు మీటింగ్ మధ్యలోంచి లేచి ఇది మీ కియ్యమన్నారమ్మా తెల్లవార కట్టు పెడుతున్నామని చెప్పారు."

సమాధానం చెప్పకుండా అచేతనంగా నిలబడ్డ రాధకి మరొక్కసారి చెప్పి-

వెడుతున్న శంకర్ డ్రైవర్‌ని కలో నిజమో అర్థం కానట్టు చూస్తూ వుండిపోయింది రాధ.

శంకర్ కళ్ళలో ఎవరికీ అర్థంకాని భావా



లకే తననే ఆశ్చర్యంలో ముంచిన అతని ప్రవర్తనకీ తగిన సమాధానం తప్పకుండా ఇందులో వుండి వుంటుంది. క్షణం కూడా ఆలశ్యం భరించలేనట్లు పేకెట్ విప్పినరాధ చేతులు వొణికాయి. కళ్ళు చెదిరాయి.

## పాప్యులారిటి ఈజేసిన్

తెల్లని కాగితంలో శంకర్ అందమైన కళ్ళునీళ్లతో వెంటాడుతున్నట్టు మెరిశాయి.

"తల్లీ రాధీ!

వినా్ళ్ళుంది నిన్ను చూసి!!! నా గుండెల్లో నిదురపోయి, నా భుజాలెక్కి ఆడుకున్న నా రాధతల్లి ఇంత పెద్దదై నిండుగా, అందంగా అనురాగాన్ని గుండెల్లో దాచుకుని నా కోసం వస్తే రెండు చేతులూ జాపి


## అజంతా ఎల్లోరాల అందాల లోకంలో...



### హరివిల్లు విరిసింది, కావ్యం కళ్లు తెరచింది

అజంతా ఎల్లోరాల అద్భుత నేతగాళ్ల దగ్గరకు-పెదవి మీద చిన్న ప్రార్థనతో, వారి భావికోసం ప్రణాళికలతో, గుండెడు ఆశతో వెళ్లాం—ఒకనాడు వారు సృష్టించిన నేతల అందాలను తిరిగి సృష్టించడానికి, వాటి అందాలను అందరితో పంచుకోవడానికి, వాటిని వేసుకొన్న వారి మనసులను, వాటిని చూసిన వారి హృదయాలను ఆనందంతో నింపడానికిని.

దాంతో ఈనాడు మైమరపించే వస్త్రాలు సాధ్యపడ్డాయి...మీడియం, ఫైన్, సూపర్ ఫైన్ చాదర్లు, మల్ మల్, చీరలు, షర్టింగులు, వాయిల్స్, దుప్పట్లు, సూటింగులు...టెక్స్‌కాం ఉత్పత్తి చేసే ప్రతి వస్త్రంలో—మన పురాతన అందాల వైభవం తొంగిచూస్తుంది.

### వస్త్రాలలో కొత్త అందాలకు టెక్స్‌కాం

టెక్స్‌టైల్ కార్పొరేషన్ ఆఫ్ మరాఠ్‌వాడా లి: ఆన్ వికార్ బిల్డింగ్, అదాలత్ రోడ్, ఔరంగాబాద్ (మహారాష్ట్ర)

లింటాస్-TT.4-203 TL

ఆత్రంగా గుండెలకి హత్తుకోలేని నిస్సహాయుడినైన నీ శంకర్ అన్నయ్యని క్షమిస్తావా తల్లీ -

నేను మద్రాస్ వచ్చాక మాష్టారికి కొన్నాళ్ళు ఉత్తరాలు వ్రాశాను. బదిలీ అవబోతోందని వ్రాశారు గానీ ఎక్కడికో వ్రాయలేదు...—

రాధా! ఇవాళ నే నెంత అదృష్టవంతుణ్ణి! నిన్నీ విధంగా చూడగలిగాను.

కానీ మనసారా మాట్లాడలేక నా ఆనందాన్ని ఆవేదనగా గుండెల్లోనే దాచుకుని కన్నీటితోనే నీకు వీడ్కోలు చెప్పాను. మామూలు అభిమానిని చూసినట్టు అందరి ముందు ప్రవర్తించాను.

తల్లీ! నేను సినిమా వాడిని. పైగా పది మందితో గంతులు వేసే హీరోని. నువ్వు పరువంలో వున్న ఆడపిల్లవి. అదీ రాత్రి వచ్చావు. అవే ... అక్కడివాళ్ల ఊహలకి చక్కని రంగులు వేస్తాయి.

ఈ క్షణంలో ఇంటికి వచ్చి మాష్టారితో కబుర్లు చెపుతూ నీ చేతి అన్నం తినాలని తహతహలాడుతున్నాను. కానీ నా ప్రతీ అడుగునూ ఫొటోలు తీసేవాళ్ళున్నారు. నా ప్రతీ చర్యలోనూ అర్థాలు వెతికేవాళ్ళున్నారు.

నేను మనిషిని కాదు రాధీ! మమతలు బలవంతాన చంపుకుని ఆనందాన్ని పెదాలపై పులుముకుని నా కోసం కాక అందరి కోసం బ్రతుకుతున్న మనసు చచ్చిన మరమనిషిని. ఈ కాస్త వ్రాయటానికే నాకు ఐదునిముషాలు విరామం దొరకలేదు.

మిమ్మల్ని చూడాలని వుంది — మాస్టారికి నమస్కారాలు చెప్పు మీరందరూ నా దగ్గరకు వచ్చేస్తే ... ఎంత బావుండును, రాధీ ...! చూశావా అప్పుడే అందరి కళ్ళూ నా మీదున్నాయి. ఒక్కమాట ... మీ వదిన కోసం తీసిన చీరె నీకు పంపుతున్నా — ఆడబడుచుగా అందుకుంటావు కదూ.

డిన్నరుకి పిలుపొచ్చింది.
రాధీ! ఇప్పుడు నాకేమనిపిస్తోందో తెల్సా,
"పాప్యులారిటీ ఈజె సిన్ రియల్లీ..."

శంకర్ —

పసిపాపలా వెక్కిళ్ళు పెడుతున్న రాధనీ, ఉత్తరాన్ని మార్చి మార్చి చూసిన శంకర్ మాస్టారు అంతా అర్థమైనట్టు తృప్తిగా నిట్టూర్చారు.

## * ఫాలాక్షుని డైరీ *

## గుమాస్తా అర్హత!

'ఎంప్లాయిమెంట్ న్యూస్' అనే పత్రికలో ఉద్యోగము కొరకు దరఖాస్తులు కోరబడుచున్నవనే ఓ ప్రకటనలో 'టెంపరరీ క్లార్క్' ఉద్యోగానికి సివిల్ ఇంజనీరింగ్ డిగ్రీ వున్న యెడల మంచిది అని వున్నదట!

## సరదాకో వంతెన!

కేరళలో ఫలానాచోట ఓ బ్రిడ్జి కడతాం, కడతామని ఆ ప్రభుత్వం చెప్పి చెప్పి చివరికి కట్టేసిందట. వారు కట్టిన బ్రిడ్జి క్రింద ఓ కాలవ గానీ, చిన్న మురిక్కాలవగానీ లేదట. రయ్యినో బ్రిడ్జి కట్టేశారంతే. కట్టాక మనం ఏ నదిమీద, ఏ కాలువమీద కట్టామో బ్రిడ్జి అన్న మాటని ప్రశ్నేసుకుంటే యీ సమాధానం దొరికిందట. చివరికది రైలుమార్గం మీద వంతెనా అంటే అదీకాదట సరదాకో బ్రిడ్జనమాట!

## బరువు మనిషి!

ప్రపంచంలో ఏవొక్కడూ ఊహించడానికి కూడా వీల్లేనంత బరువు యు. ఎస్. ఏ.కు చెందిన ఐరివాస్‌లో రాబర్ట్‌హియూస్‌అనే ఆయన వుండేవాడట. ఆయన 1069 పౌన్లబరువుండేవాడట. తన 32వ ఏట 1958 లో యాయన చనిపోయాడట.

## చదువుపై ప్రభుత్వ ఖర్చు!

న్యూజిలాండు తనదేశంలో పౌరుని చదువు కోసం ఆదేశం ఏటికి సరాసరి ఓ పౌరుని మీద 808 రూపాయలు [మన లెక్కలో] ఖర్చు చేస్తోందట. అదేవిధి ఆస్ట్రేలియా 779 రూపాయలు, బ్రిటను 721 రూపాయల, సింగపూరు 200 రూపాయలూ ఖర్చుచేస్తుంటే మనభారతదేశం 120 రూపాయలు ఖర్చు చేస్తోందట.

### విలాసయాత్ర వసతి!

ఆస్ట్రేలియాలో ఓ కంపెనీ తన వ్యాపారాన్ని ఓ లెక్కకుపెంచిన వారికి కొన్ని వసతులిస్తామనీ 95 శాతం పెంచిన రిప్రజింటేటివ్‌లకు ఏదైనా ఓ విదేశంలో ఉల్లాసయాత్రకు రానూపోనూ విమానం టిక్కెట్లు, ఖర్చులూ భరిస్తామని, నూటికి నూరుశాతంపెంచినట్లయితే భార్యా పిల్లలతో కోరిన దేశానికి ఉల్లాసప్రయాణం ఖర్చులు భరిస్తామని తెలియ జెప్పిందట. కానీ ఆ కంపెనీలో ఏ రిప్రజంటేటివ్ కూడా 95 శాతం దాటలేదట. మాకీ వసతే బాగుందని విడిగానే ఉల్లాసయాత్రలు పోతున్నారట —దీని భావమేమి!!

### అంతుపట్టని కారణం!

అలనాటి ఈజిప్టుదేశపు రాజుల శవాలు త్రవ్వితీస్తే యీ నాటికి కూడా చెడకుండా అదేప్రకారం వున్నాయట. దీనికి చాలా ఆశ్చర్యపోయి, శవాలలా వుండడానిక్కారణం కేవలం శవాలకు వుపయోగించిన రసాయనద్రవ్యాలేపాన్యమని, మరి కొంచెం ఆలోచించి అదేమీకాదు ఆ శవాలలా పాడవకుండా వుండడానికికారణం ఈజిప్టు వాతావరణము, క్రిమి[illegible] తని ఆ నేలే కారణమంటున్నారట, మరితర శవాలు కూడా కుళ్ళరాదుకదా ఆ కారణమే అయితే!!

### గొడుగు గతచరిత్ర!

చాలా కాలం క్రితమే యీజిప్టుదేశంలో గొడుగును ఉపయోగించేవారట. కానీ ఆ కాలంలో గొడుగు కేవలం ఆడవారు తమ ముఖానికి ఎండతగులకుండా వుండేందుకు ఉపయోగించేవారట. మగవాళ్ళు మాత్రం గొడుగుజోలికే పోయేవారుకాదట. ఆ పద్ధతిలో గొడుగులవారి అలంకరణలో ఒక ఆభరణంలా వుండ రోజుల్లో మొట్టమొదట లండన్ నగరంలో జోన్స్‌హన్వేఅనే ఆయన సాహసించి, గొడుగును వానలో వాననుంచి తప్పించుకునే సాధనంగా ఉపయోగించాడట. ఆశ్వాడాయన్ని లండన్ నగరంలో ఆడవారేగాక, మగవాలు కూడా చాలా ఎగతాళి చేశారట. అయినా ఆతను వాటిని లక్ష్య పెట్టక గొడుగేసుకు ఎండలో కూడా తిరిగేవాడట.

### నాలుగోఏటే రచయిత్రి అయిన అమ్మాయి!

డారతీస్ట్రాయిట్ అనే అమ్మాయి తన నాలుగో ఏట 'ప్రపంచం ఎలాపుట్టింది! ఎలా ఆరంభింపబడింది' అనే విషయం మీద పుస్తకంరాసి ప్రచురించిందట. ఆమెకు యిప్పుడు 19వ ఏడుట!

### తమిళనాడులో విడాకుల కేసులు

తమిళనాడులోని మద్రాసు, సేలం, చిదంబరం తిరుచ్చి మొదలైన నగరాలలోని కోర్టులలో 456 వివాహరద్దు [విడాకులు] కేసులు విచారణలో వున్నాయట. వీటన్నిటికి భార్యా భర్తల నిరంతర కలహాలు, ఒకరినొకరర్థం చేసుకోలేకపోవడాలు, చాలీచాలని జీతాలు, ఆపుకోలేని ఖర్చులు వంటివి కారణాలట! లేక అన్యోన్యదాంపత్యం, ఎక్కువైన్యా రాబడులు, తక్కువఖర్చులూ ఎలా అవుతాయి!! సిల్లీ!

### దుబారా తగ్గితే దిగుమతి తగ్గుతుంది

హిందూదేశంలోని పౌరులంతా వస్తువులను, వనరులను చక్కగా ఉపయోగించి, దుబారాలను, అనవసర ఉపయోగాలను తగ్గించినట్లయితే మన దేశం 1200 కోట్ల రూపాయలకిమ్మతు చేసే నూనెలు, 400 కోట్ల రూపాయలు ఖరీదు చేసే ఎరువులూ విదేశాల నుంచి దిగుమతి చేసుకోవాన్ని అరికట్టవచ్చును!